## వెంకటాద్రి సర్పంచ్‌కు మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు పరామర్శ

మిర్యాలగూడ రూరల్ : వీటీ పాలెంలో పేరెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

తమిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి10 : మండలంలోని వెంకటాద్రి పాలెం సర్పంచ్ మేనమామ పల్లె పేరెడ్డి ఇటీవల మృతి చెందారు. శ్రీనివాస్ నగర్‌లో పేరెడ్డి చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు పూలమాల వేసి నివాళులర్పించారు. నివాళు లర్పించిన వారిలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, రైతు బంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కుందూరు వీరకోటిరెడ్డి, రైతు సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు నామిరెడ్డి యాదగిరి రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఏడుకొండలు, చౌగాని భిక్షంగౌడ్, దొంతిరెడ్డి వెంకట్ రెడ్డి ,వినోద్ నాయక్, బచ్చలకూరి శ్రీనివాస్, రమేశ్ బాబు, వీరయ్య, భరత్ పాల్గొన్నారు.

మాడ్గులపల్లి : మండలంలోని బొమ్మకల్ గ్రామానికి చెందిన రెడ్డెపాక మల్లమ్మ శుక్రవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందింది. మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు శనివారం మల్లమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, పీఏసీఎస్ చైర్మన్ జెర్రిపోతుల రాములుగౌడ్, నాయకులు నిమ్మల నవీన్‌రెడ్డి, మారుతి వెంకట్‌రెడ్డి ఉన్నారు.

## రైతులకు నాణ్యమైన ఎరువులను అందజేయాలి : డీఏఓ

శాలిగౌరారంలో ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న డీఏఓ శ్రావణ్‌కుమార్

శాలిగౌరారం, ఫిబ్రవరి 10: రైతులకు నాణ్యమైన ఎరువులను సరఫరా చేయాలని డీఏఓ పాల్వాయి శ్రావణ్‌కుమార్ అన్నారు. మండలకేంద్రంలోని ఎరువుల దుకాణాన్ని శనివారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎరువుల దుకాణం యజమానులు ఎరువులను ఈ- పాస్ మిషన్ ద్వారానే అమ్మకాలను జరుపాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. ఏఓ సౌమ్యశృతి ఉన్నారు.

## 'విద్యతోనే సమాజంలో గుర్తింపు'

జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులతో మండల నోడల్ అధికారి శ్రీనివాస్

కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 10 : విద్యతోనే సమాజంలో ప్రతి ఒక్కరికీ గుర్తింపు వస్తుందని మండల నోడల్ అధికారి,హెచ్ఎం చెరుపల్లి శ్రీనివాసులు అన్నారు. గత నెల 28న నిర్వహించిన మండల స్థాయి చిత్రలేఖనం పోటీల్లో మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు పల్లవి (చిత్ర లేఖనం), ఎం. లిఖిత (పెయింటింగ్), ఆర్. నవ్యశ్రీ (పాటలు) బి.స్పందన ప్రతిభ చూపారు. వీరు ఈ నెల 12న నల్లగొండలో నిర్వహించిన పోటీల్లో పాల్గొనున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను మండల నోడల్ అధికారి శ్రీనివాస్ అభినందించారు. కార్యక్రమంలో కర్నాటి వెంకటేశ్వర్లు, నల్లా నర్సింహ, సముద్రాల శ్రీనయ్య, కోర్ర లోక్యానాయక్, జనార్దన్‌రెడ్డి, కళమ్మ, జగదీశ్, చంద్రయ్య, నీరజ, సైదానాయక్, దేవకుమార్, ఆశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

## హాలియా మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాసానికి అనుమతించాలని వినతి

హాలియా, ఫిబ్రవరి 10 : హాలియా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు అనుమతించాలని కోరుతూ శనివారం హాలియా మున్సిపాలిటీకి చెందిన కాంగ్రెస్ కౌన్సిలర్లు కలెక్టర్ హరిచందనను కలిసి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, కౌన్సిలర్లు యడవల్లి అనుపమానరేందర్‌రెడ్డి, అన్నెపాక శ్రీనివాస్, గౌని సుధారాణి రాజామేశ్, పిల్లి చంద్రకళ, ప్రసాద్‌నాయక్, తక్కెళ్లపల్లి ఎల్లమ్మలతో పాటు కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణగౌడ్, తక్కెళ్లపల్లి సైదులు ఉన్నారు.

KENDRIYA VIDYALAYA BHONGIR
Alimineti Laxmamma Narsa Reddy Memorial Govt Jr. College, Banjara Hills, Bhongir
Lok sabha Constituency, Yadadri Bhuvanagiri District, Telangana state – 508 116
WALK-IN -INTERVIEWS
Eligible and interested candidates may attend Walk-in-interviews for preparation of a Select Panel of Contractual staff for academic session 2024-25, as per the schedule and Posts given below.
Date : 17.02.2024 at 8.30 AM- TGT (All Subjects), PRT's, Sports Coach, Special Educator, Computer instructor, Academic Counselor, Nurse.
Venue : KENDRIYA VIDYALAYA, BHONGIR
For futher details visit: http://bhongir.kvs.ac.in PRINCIPAL

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
★సూర్యపేట హైటెక్ బస్టాండు దగ్గరలో మానస నగర్ పరిధిలో 233.00 Sq.yds గల ప్లాటు అమ్మబడును. నో బ్రోకర్స్, వెంటనే సంప్రదించండి: 7386961090
NTW-323257

COMMERCIAL FOR SALE
★సికింద్రాబాద్, S.D. రోడ్, స్పష్నలోక్-సూర్యకిరణ్ కాంప్లెక్స్, 500 Sft., ఆఫీస్/గోడౌన్, 5వ అంతస్తు, సపరేట్ బాత్‌రూమ్, లిఫ్ట్/పార్కింగ్ కలిగిన కమర్షియల్ స్పేస్ అమ్మకం కొరకు కలదు. సెల్: 9246242210.
NT-319436

ప్లాట్లు కొనబడును
★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, పసుమాముల, రామోజీ, కోహెడ, సాగర్ పంపు, గుంతపల్లి, బాటసింగారం, తూప్రాన్‌పేట్, మల్కాపురం, పోచంపల్లిలో ప్లాట్లు కొనబడును. J.సుధాకర్ గౌడ్: 9948172307, 9390846522.
NT-313886

CHANGE OF NAME
★I, REHANA JAMEEL (Old Name), R/o. H.No. 4-11-260/1/A, Abbasiya Cly., Devarkinda Road, Nalgonda Town Dist., TS. Changed My Name as REHANA PARVEEN (New Name), W/o. Mohammed Jameel Ahmed.
NT-311610

మద్యం (ఆల్కహాల్) మాన్పించబడును
★త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి, మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా ఆయుర్వేద మందుతో మాన్పించవచ్చు. సైడ్ ఎఫెక్ట్స్ లేవు. కేంద్రీయ ఆయుర్వేద. ఫోన్: 9652899899.
NT-319957

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | చౌటుప్పల్ : 9182777636

## మహాలక్ష్మి దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలి

● దేవరకొండ ఆర్డీఓ శ్రీరాములు

పీఏపల్లి : సమీక్ష నిర్వహిస్తున్న ఆర్డీఓ శ్రీరాములు

పెద్ద అడిశర్లపల్లి, ఫిబ్రవరి 28 : ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలులో భాగంగా రూ.500లకే గ్యాస్ పథకం సంబంధించిన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ పరిశీలన వేగవంతం చేయాలని దేవరకొండ ఆర్డీఓ శ్రీరాములు అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో రెవెన్యూ,అంగన్‌వాడీ, పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 4,370 మందికి గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని ఇందులో 2,200 దరఖాస్తుల పరిశీలన పూర్తి చేశారని మిగిలిన వాటిని తక్షణమే పూర్తి చేయాలని సూచించారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి నాగమల్లేశ్వర్‌రావు, తాసీల్దార్ శ్రీనివాస్, ఎంపీఓ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

**పర్యవేక్షణ**

మిర్యాలగూడ రూరల్ : మండలంలోని రా యినిపాలెం, గూడూరు, శ్రీనివాసానగర్, తుంగపహాడ్ గ్రామాల్లో గ్యాస్ సిలిండర్ సబ్సిడీపై అందించేందుకు లబ్ధిదారులను గుర్తించేందుకు జరుగుతున్న దరఖాస్తుల పరిశీలనను తాసీల్దార్ హరిబాబు పర్యవేక్షించారు.

అలాగే గ్రామాల్లో నిర్వహించే అంగన్‌వాడీలను ఆయన తనిఖీ చేశారు.

### 13న బీఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

పెద్దఅడిశర్లపల్లి, ఫిబ్రవరి 23 : సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులను నిర్వహణ కృష్ణా రీవర్ బోర్డుల కు అప్పగించడం పట్ల ఈనెల 13 నల్లగొండలో నిర్వహించే బీఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వల్లపురెడ్డి శనివారం ఒక ప్రకటనలో కోరారు. మండలంలోని పలు గ్రామాల నుంచి ప్రజలు హాజరై సాగునీటి విషయంలో నల్లగొండ జరుగుతున్న అన్యాయాన్ని ఖండించాలని కోరారు.

### వీధి కుక్కల దాడిలో ఇద్దరికి గాయాలు

మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి10 : మండలంలోని జంకుతండాలో వీధికుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. గ్రామంలో విచ్చల విడిగా తిరుగుతూ ఎదురుపడిన వ్యక్తులపై దాడులు చేస్తున్నాయి. శనివారం తండాకు చెందిన మేరావత్ కుమారి ఇంట్లోకి కుక్క ప్రవేశించి ఆమెపై దాడి చేసి గాయపర్చింది. అలాగే తండాకు చెందిన ధనావత్ సాగర్ బాలుడిపై దాడి చేసి తీవ్రంగా గాయపర్చింది. అధికారులు స్పందించి కుక్కల బెడదను నివారించాలని తండా వాసులు కోరుతున్నారు.

### రైలు పట్టాలపై పసికందు మృతదేహం

నీలగిరి, ఫిబ్రవరి 10 : జిల్లా కేంద్రంలోని పానగల్ రైల్వే బ్రిడ్జి కింద ఉన్న పట్టాలపై పసికందు మృతదేహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు శనివారం ఉదయం వదిలి వెళ్లారు. రైల్వే ట్రాక్‌మన్ చూసి స్టేషన్ మాస్టర్ సమాచారం అందించారు. దాంతో ఆయన రైల్వే ఎస్ఐ కె.సాలకమ్మ ఫిర్యాదు చేయడంతో ఆమె సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ప్రభుత్వ దవాఖాన మార్చురీకి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. నార్కట్‌పల్లి మండలం తొండ్లాయి గ్రామానికి చెందిన శేఖర్, నవితకు పది రోజుల క్రితం ప్రభుత్వ దవాఖానలో ఆడ కవల పిల్లలకు జన్మనిచ్చారు. అందులో ఒక పాప శుక్రవారం సాయంత్రం దవాఖానలో మృతి చెందింది. అయితే శిశువు మృతదేహం ట్రాక్‌పైకి ఎలా వచ్చిందో తల్లిదండ్రులను అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

### కేరళపై కేంద్రం నిరంకుశ ధోరణి మానుకోవాలి : సీపీఎం

మునుగోడు, ఫిబ్రవరి10 : కేరళలోని ఎల్డీఎఫ్ ప్రభుత్వంపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరంకుశ ధోరణి అవలంబిస్తున్నదని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం అన్నారు. మండల కేంద్రంలో సీపీఎం కార్యాలయంలో శనివారం నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యత తప్పని సరి

● మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్

డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 10: పట్టణంలో చేపట్టే డ్రైనేజీ నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. పట్టణంలోని సాగర్ రోడ్డు ఇరువైపులా నిర్మిస్తున్న డ్రైనేజీ నిర్మాణ పనులను శనివారం ఆయన పరిశీలించి మాట్లాడారు. కోదాడ- జడ్చర్ల జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా సాగర్ రోడ్డుకు ఇరువైపులా మీటర్ వెడల్పుతో నిర్మిస్తున్న డ్రైనేజీ నిర్మాణ పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా నాణ్యతతో నిర్మించాలని ఆయన కాంట్రాక్టర్‌కు సూచించారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్‌రావు, డీఈ సాయిలక్ష్మి, ఏఈ హసీంబాబా ఉన్నారు.

### సీపీఆర్‌తో పునర్జన్మ

నార్కట్‌పల్లి : సీపీఆర్‌పై అవగాహన కల్పిస్తున్న ఏఎస్ఐ నర్సిరెడ్డి

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 10: గుండెపోటు వచ్చిన వ్యక్తికి సీపీఆర్ అందిస్తే పునర్జన్మ అందించినట్లేనని కామినేని వైద్య కళాశాల ప్రొఫెసర్ సాయి సత్యనారాయణ పేర్కొన్నారు. కామినేని ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, నార్కట్‌పల్లి స్థానిక బస్టాండ్ ఆవరణలో శనివారం గుండెపోటుకు, గుండె నిర్మాణంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం వయసుతో సంబంధం లేకుండా అందరికీ గుండె పోటు వస్తుందని వచ్చిన వారికి అత్యవసర ప్రథమ చికిత్స అందించడమే సీపీఆర్ అని పేర్కొన్నారు. సీపీఆర్‌పై అందరూ అవగాహన పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ వెంకటమ్మ, ఏఎస్ఐ నర్సిరెడ్డి, డాక్టర్లు సుమిత్, షామిలి, శివకుమార్, రాకేశ్, అడ్మిన్ హలీముద్దిన్, అస్మత్, పీఆర్ఓ కిరణ్ పాల్గొన్నారు.

### మేకల దొంగలు అరెస్ట్

● నిందితుల నుంచి మేకలు, కారు, సెల్‌ఫోన్లు స్వాధీనం

మర్రిగూడ, ఫిబ్రవరి 10 : మేకలను అపహరిస్తున్న దొంగల ముఠాను మర్రిగూడ పోలీసులు అరెస్ట్ చేశారు. సీఐ నవీన్‌కుమార్, ఎస్ఐ రంగారెడ్డి శనివారం విలేకరుల సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. ఈ నెల 2, 7 తేదీల్లో మండలంలోని శివన్నగూడెం గ్రామానికి చెందిన ఇరుగదిండ్ల సత్తయ్య మేకల దొడ్డిలో 3 మేకలు, పల్లె ఆంజనేయులు చెందిన 2 మేకలను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించుకుపోయారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు తెలిపారు. గ్రామంలోని సీసీ కెమెరాలో రికార్డ్ అయిన దృశ్యాల ఆధారంగా దర్యాప్తు కొనసాగించినట్లు చెప్పారు. శనివారం మండలంలోని సరంపేట ఎక్స్ రోడ్డు వద్ద వాహన తనిఖీల్లో అనుమానం వచ్చి ఓ కారును సోదా చేస్తున్న సమయంలో అందులోని వ్యక్తులు పరారయ్యేందుకు ప్రయత్నించారు. దాంతో పోలీసులు వారిని పట్టుకుని విచారించగా నేరం అంగీకరించినట్టు వెల్లడించారు. ఏ1గా అలీనగర్ చెక్‌పోస్ట్ గ్రామానికి చెందిన సంపంగి వెంకటేశ్, ఏ2గా నిడమనూరుకు చెందిన దాసర్త వినోద్, ఏ3గా నర్సింగ్‌భట్లకు చెందిన కనుకల బాలరాజు, ఏ4గా కనగల్‌కు చెందిన కుతాటి క్రాంతిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వివరించారు. కుతాటి క్రాంతి అనే మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లు చెప్పారు. నిందితులు మర్రిగూడ మండలంలోనే కాకుండా గతంలో మంచాల, సంస్థాన్ నారాయణపురం, నాంపల్లి, మునుగోడు, దేవరకొండ మండలాల పరిధిలో దొంగతనాలు చేసినట్లు విచారణలో తేలిందన్నారు. నిందితుల నుంచి 8 మేకలు, 3 సెల్‌ఫోన్లు, ఓ కారు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

### విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు

తిరుమలగిరి(సాగర్), ఫిబ్రవరి 10: వన్ ఛాలెంజ్ సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని డొక్కలబావితండా గ్రామంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో చదువుతూ గురుకుల, నవోదయ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు శనివారం పరీక్ష ప్యాడ్‌లు, పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశారు. ఫౌండేషన్ చైర్మన్ నూకల వేణుగోపాల్‌రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు నహీంపాషా, మాజీ సర్పంచ్ జ్యోతీశంకర్, సోమ్లానాయక్ పాల్గొన్నారు.

## న్యూస్ స్కూల్‌లో స్వపరిపాలన దినోత్సవం

స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

నల్లగొండ రూరల్, ఫిబ్రవరి 10 : పట్టణంలోని న్యూస్ పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు జిల్లా ప్రజాప్రతినిధులను అనుకరిస్తూ ప్రధాన రహదారి గుండా ర్యాలీ నిర్వహించారు. ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలోపాఠశాల చైర్మన్ అనంతరెడ్డి, ప్రిన్సిపాల్ తిరుమల్‌రెడ్డి , హెచ్ఎం గంట్ల పద్మ, స్పందన, పర్వతరెడ్డి, జగన్‌మోహన్ రెడ్డి, లక్ష్మణ్, ఫాతిమా పాల్గొన్నారు.

### ఎస్ఐల బాధ్యతల స్వీకరణ

శాలిగౌరారం, ఫిబ్రవరి 10 : జిల్లా వ్యాప్తంగా పలువురు ఎస్ఐలు బదిలీలు కాగా శనివారం కొంతమంది బాధ్యతలు స్వీకరించారు.శాలిగౌరారం ఎస్ఐగా అయిలయ్య శనివారం బాధ్యతలు చేపట్టారు.శాలిగౌరారంలో ఇప్పటి వరకు ఇక్కడ ఎస్ఐగా విధులు నిర్వర్తించిన ఎస్ఐ సతీశ్ నకిరేకల్‌కు బదిలీ కాగా ఆయన స్థానంలో సూర్యాపేట డీసీసీబీలో పని చేస్తున్న అయిలయ్యను శాలిగౌరారం బదిలీ చేయడంతో బాధ్యతలు స్వీకరించారు.

### కొండమల్లేపల్లి ఎస్ఐగా రామ్మూర్తి

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి ఎస్ఐగా రామ్మూర్తి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేస్తున్న వీరబాబు పెద్దవూరకు బదిలీ అయ్యారు. నల్లగొండ ట్రాఫిక్ ఎస్ఐగా పనిచేస్తున్న రామ్మూర్తి బదిలీపై ఇక్కడికి బాధ్యతలు స్వీకరించారు.

### గుడిపల్లి ఎస్ఐగా నర్సింహులు

పెద్దఅడిశర్లపల్లి, ఫిబ్రవరి 10: గుడిపల్లి ఎస్ఐగా నర్సింహులు శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన రంజిత్‌రెడ్డి నల్లగొండ డీసీసీబీ బదిలీ కాగా వీఆర్‌లోఉన్న నర్సింహులు ఇక్కడికి బదిలీపై వచ్చారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

రాజు (ఫైల్)

శాలిగౌరారం, ఫిబ్రవరి 10 : మండలంలోని పెర్కకొండారం అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందాడు. మృతుడి తండ్రి చంద్రయ్య తెలిపిన వివరాల ప్రకారం..గ్రామానికి చెందిన దర్నబోయిన రాజు(42)గ్రామంలో కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈక్రమంలో మద్యానికి కూడా బానిసయ్యాడు. భార్య, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. పెద్ద కూతురు వివాహం కాగా చిన్న కూతురుది వివాహం చేయాల్సి ఉంది. రాజు భార్య రమణ హైదరాబాద్‌లో ఉన్న పెద్ద కూతురు వద్దకు 10 రోజుల క్రితం వెళ్లింది. శుక్రవారం సాయంత్రం అదే గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు రాజును ఇంటి నుంచి బయటికి తీసుళ్లారు. రాజుకు ఇరువురు మద్యం తాపించడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లినట్లు, అటు నుంచి నల్లగొండలోని ఓప్రైవేట్ దవాఖానకు తరలించగా వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు మృతి చెంది నట్లు నిర్ధారించారు. శనివారం తెల్లవారుజామున రాజు శవాన్ని ఇంటి ముందు వేసి వెళ్లారు. కాగా నా కోడలు రమణకు అదే గ్రామానికి చెందిన వ్యక్తితో వివాహేతర సంబంధం ఉందని, తన కొడుకు రాజు మృతికి వాళ్లే కారణమని, మద్యంలో గుర్తు తెలియని విషం కలిపి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేస్తూ రాజు తండ్రి చంద్రయ్య ఎస్ఐకి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీస్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## 'పది' పరీక్షల్లో నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలి

● అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నీలగిరి, ఫిబ్రవరి 10 : త్వరలో జరగబోయే పదో తరగతి పరీక్షల్లో పాఠశాలలు నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ సూచించారు. స్థానిక సెయింట్ ఆల్ఫోన్సస్ ఉన్నత పాఠశాలలో శనివారం డీఈఓ భిక్షపతి అధ్యక్షతన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీ ప్రత్యేక అధికారులు, ఆదర్శ పాఠశాలల ప్రిన్సిపాళ్ల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. పరీక్షలను పారదర్శకంగా, పగడ్బందీగా నిర్వహించి, 'సీ' గ్రేడ్ విద్యార్థులను ఉపాధ్యాయులు దత్తత తీసుకొని ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేటట్లు చూడాలన్నారు. గతేడాది 50 శాతం లోపు ఉత్తీర్ణత సాధించిన 19 పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేకంగా సమావేశమై వంద శాతం ఫలితాలు సాధించే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఇందుకు ఉపాధ్యాయులు ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. సమావేశంలో జిల్లా సెక్టోరల్ అధికారులు, డీసీఈబీ సెక్రటరీ, ఎఫ్ఏఓ మండల విద్యాధికారులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి బంజారాలు ఐక్యం పోరాడాలి

● ట్రైకార్ మాజీ చైర్మన్ రామచందర్ నాయక్

భాస్కర్‌నాయక్‌ను సన్మానిస్తున్న రామచందర్‌నాయక్

తతతత్రిపురారం, ఫిబ్రవరి 10 : బంజారాలు సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరడాలని ట్రైకార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రామచందర్ నాయక్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నాగార్జున సాగర్ అధ్యక్షుడిగా ఎన్నికైన ధనావత్ భాస్కర్‌నాయక్ సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమస్యలు పార్టీలకతీతంగా కృషి చేయాలన్నారు. అలాగే ఈనెల 15న సంత్ సేవాలాల్ జయంతి సందర్భంగా ప్రభుత్వం సెలవు దినం ప్రకటించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అనుముల పాండమ్మశ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ భారతీభాస్కర్‌నాయక్, ముడిమల్ల బుచ్చిరెడ్డి, బనావత్ బాబురావునాయక్, రవికుమార్ నాయక్, సుశీల్‌నాయక్, హన్మంతునాయక్, ధనావత్ రవినాయక్ పాల్గొన్నారు.

## నేషనల్ హైవే అథారిటీ కౌన్సిల్ సభ్యుడిగా శ్రీనివాస్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 10: జాతీయ రహదారుల భద్రత కౌన్సిల్ సభ్యుడిగా మిర్యాలగూడ పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది గూడూరు శ్రీనివాస్‌రావును నియమిస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, రీజినల్ అధికారి సుబోధ్‌కుమార్ శనివారం తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని జాతీయ రవాణా, రహదారులపై జరిగే భూసేకరణ, ప్రమాదాలు వంటి కేసులను ప్రభుత్వం తరుపున వాదించేందుకు తెలంగాణ రాష్ట్ర రీజియన్ నుంచి 12 మంది నామినేట్ చేయగా అందులో సీనియర్ న్యాయవాది గూడూరు శ్రీనివాస్‌ను నియమించినట్లు తెలిపారు. శ్రీనివాస్‌రావు నియామకం పట్ల మిర్యాలగూడ బార్ అసోసియేషన్ సభ్యులు కుంభం శ్రీనివాస్‌రెడ్డి, వాకిటి శ్రీనివాస్, పవన్‌కుమార్, మల్లేశ్, రాజశేఖర్, ధూపాటి మట్టయ్య, మంజునాథ్, దేవులపల్లి శ్రీనివాస్ చారి అభినందనలు తెలిపారు.

## వెనిగండ్లలో సీసీ రోడ్డు పనుల ప్రారంభం

రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న జడ్పీటీసీ రామేశ్వరి

నిడమనూరు, ఫిబ్రవరి 10 : మండలంలోని వెనిగండ్ల గ్రామంలో ఉపాధి హామీ నిధులు రూ.5 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను జడ్పీటీసీ నందికొండ రామేశ్వరి మట్టారెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ రహదారుల నిర్మాణంతో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం ఏర్పడుతుందన్నారు. ప్రజలు సీసీ రోడ్డు ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు అంకతి సత్యం, పంచాయతీ ప్రత్యేకాధికారి సునీత, టీపీసీసీ డెలిగేట్ ముంగి శివమారయ్య, కాంగ్రెస్ నాయకులు కొండా శ్రీనివాస్‌రెడ్డి, నర్సింగ్ విజయ్ కుమార్, లక్ష్మీనర్సింహారావు, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, పీఏసీఎస్ డైరెక్టర్ పోలె రవి, గాదె సుధాకర్, తిరుమల్ యాదవ్ తదితరులున్నారు.

## మధురానగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్